సంపుటి :02 సంచిక :104 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 37

మంగళవారం 10, జూన్ 2025

## ట్రైనీ ఎస్సైపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

ఇద్దరు కానిస్టేబుళ్లపై కూడా నమోదు

03







## ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

04

# అసంతృప్తి



కాంగ్రెస్ లోని ముఖ్య నేతలను నిరాశపరిచిన తాజా పరిణామాలు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గ విస్తరణలో దక్కని చోటు
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే
- తీరా నాయినికి ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం
- అంత పెద్ద పదవి చేసేటంత సమయం లేదన్న రాజేందర్ రెడ్డి
- ఇంకెవరికైనా పని చేసేటోళ్లకు ఇస్తే సంతోషమని వ్యాఖ్య
- పీసీసీ అధ్యక్షుడిని కలుస్తానని మీడియాకు వెల్లడి

03

కాంగ్రెస్ పార్టీలోని తాజా పరిణామాలు ఆ పార్టీ ముఖ్య నేతలను తీవ్ర అసంతృప్తికి గురిచేశాయి. మంత్రి పదవిని ఆశించిన పార్టీలోని సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరోసారి నిరాశ చెందారు. ఇదిలా ఉంటే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశించిన మరో సీనియర్ నేత, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఉపాధ్యక్ష పదవి లభించింది. దీంతో నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన పరోక్షంగా తన అసంతృప్తిని బయటపెట్టినట్లు కనపడింది. ఈనెల 8న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి మంత్రి వర్గంలో చోటు ఆశించారు. తీరా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎస్సీ మాదిగ, మాల, బీసీ సామాజిక వర్గాల నుంచి ముగ్గురికి స్థానం కల్పించడం వరకే క్యాబినెట్ విస్తరణను పరిమితం చేసింది. రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎవరికి మంత్రివర్గం విస్తరణలో చాన్స్ ఇవ్వలేదు. ఇది మంత్రి పదవిని ఆశించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని తీవ్ర నిరాశపర్చినట్లు తెలిసింది. ఆయన అభిమానులను కూడా నిరాశపరిచింది.

- అక్షరదర్బార్, వరంగల్

# ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ

- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ
- పాత మంత్రుల శాఖల మార్పులపైనా మంతనాలు
- కులగణన, ఎస్సీ వర్గీకరణ సభలకు రాహుల్, ఖర్గేకు ఆహ్వానం
- బీజేపీ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సీఎంకు పార్టీ పెద్దల ఆదేశం
- అధిష్టానం పిలుపుతో ఢిల్లీకి ఉత్తమ్

03





## కేసీఆర్ ఏం చెప్తారు ?

బుధవారం ఘోష్ కమిషన్ ఎదుటకు మాజీ సీఎం

- ఉద్రిక్తతల దృష్ట్యా ఇన్కెమెరా విచారణకు అవకాశం
- ఫాంహౌస్లో కేసీఆర్తో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ
- కమిషన్ సంధించే ప్రశ్నలు, ఇవ్వాల్సిన సమాధానాలపై మంతనాలు

04

# పీసీసీలో 9 మందికి చోటు

- ఐదుగురికి ఉపాధ్యక్ష, నలుగురికి ప్రధాన కార్యదర్శి పదవులు
- నియోజకవర్గాలు, సామాజికవర్గాల వారీగా కేటాయింపులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య
- ఉపాధ్యక్షులుగా ఓసీలుఇద్దరు, బీసీ, ఎస్సీ, ఎస్టీ నుంచి ఒక్కొక్కరు
- ప్రధాన కార్యదర్శులుగా ఓసీలు, బీసీలు ఇద్దరేసి

## పదవుల్లో ఉమ్మడి వరంగల్ కు ప్రాధాన్యం



02

ఆశావహులు ఎప్పుడెప్పుడా ..? అని ఎదురుచూస్తున్న పీసీసీ పదవుల ప్రకటన రానే వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాత్రి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో భేటీ అయిన తర్వాత ప్రకటన వెలువడింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, ప్రజాప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించింది. గడ్డు పరిస్థితుల్లో కూడా పార్టీలో ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యమిచ్చినట్లు కనిపించింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పార్టీ నేతలు ఝాన్సీరెడ్డి, లకావత్ ధన్వంతి, నమిండ్ల శ్రీనివాస్‌కు ఉపాధ్యక్ష పదవులు కట్టబెట్టింది. వీరిలో ఇద్దరు ఓసీలు కాగా ఒకరు బీసీ, ఒకరు ఎస్సీ, ఒకరు ఎస్టీ. ప్రొఫెసర్ కత్తి వెంకట స్వామి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాసరావు, దుద్దిళ్ల శ్రీనివాస్ (శీనుబాబు)కు ప్రధాన కార్యదర్శి పదవులు కట్టబెట్టింది. వీరిలో ఇద్దరు బీసీలు, ఇద్దరు ఓసీలు. మొత్తానికి ఉమ్మడి జిల్లాలో పీసీసీ కూర్పు సామాజిక వర్గాల పరంగా నిండుదనాన్ని తీసుకొచ్చింది.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

# పెద్ది హయాంలోనే నర్సంపేట అభివృద్ధి


**బీఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ సమితి**

**మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి**



అక్షర దర్బార్, నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం పేరుతో నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిధులు గత ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులే అని బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ అధ్యక్షతన పట్టణంలోని సిటిజెన్ క్లబ్ లో నర్సంపేట పట్టణ వార్డు ముఖ్యులు, క్లస్టర్ బాధ్యులతో పార్టీ సమావేశం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పేదేండ్ల కాలంలో నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చలేదని ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతే జయపాల్ రెడ్డి,మచ్చిక నరసయ్య గౌడ్,బండి రమేష్ ,రాంప్రసాద్,కడారి కుమారస్వామి,బండి ప్రవీణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ,మాజీ కౌన్సిలర్స్,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.






# టీపీసీసీలో 9 మందికి చోటు

- **పదవుల్లో ఉమ్మడి వరంగల్ కు ప్రాధాన్యం**
- **ఐదుగురికి ఉపాధ్యక్ష, నలుగురికి ప్రధాన కార్యదర్శి పదవులు**
- **నియోజకవర్గాలు, సామాజికవర్గాల వారీగా కేటాయింపులు**
- **హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**
- **ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య**
- **ఉపాధ్యక్షులుగా ఓసీలు ఇద్దరు, బీసీ, ఎస్సీ, ఎస్టీ నుంచి ఒక్కొక్కరు**
- **ప్రధాన కార్యదర్శులుగా ఓసీలు, బీసీలు ఇద్దరేసి**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కాంగ్రెస్ శ్రేణులు, ఆశావహుల ఎదురుచూపులకు తెరపడింది. పీసీసీ కార్యవర్గ ప్రకటన సోమవారం రాత్రి రానే వచ్చింది. ఏఐసీసీ కార్యదర్శి, పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్చార్జ్ కేసీ వేణుగోపాల్ పేరిట 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శుల జాబితా విడుదలైంది. ఈ జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలకు ప్రాధాన్యం దక్కింది. ఐదుగురికి ఉపాధ్యక్ష పదవులు, నలుగురికి ప్రధాన కార్యదర్శి పదవులు దక్కాయి. అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు సామాజికవర్గాల వారీగానూ అధిష్ఠానం న్యాయం చేసిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**- ఐదుగురు ఉపాధ్యక్షులు వీరే**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, వరంగంల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పార్టీ నేత నమిండ్ల శ్రీనివాస్, పాలకుర్తి నియోజకవర్గం నుంచి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, లకావత్ ధన్వంతి ఉపాధ్యక్ష పదవులు దక్కించుకున్నారు.

**- నాయిని రాజేందర్ రెడ్డి**

విద్యార్థి దశ నుంచే రాజేందర్రెడ్డి ఎన్ఎస్యూఐలో కార్యకర్తగా పనిచేశారు. క్రమంగా యూత్ కాంగ్రెస్ లీడర్గా ఎదిగారు. వరంగల్ రాజకీయాల్లో పార్టీని నిలబెట్టేందుకు కృషి చేస్తూ వస్తున్నారు. డీసీపీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న నాయిని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో శాసనసభకు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. పార్టీలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఆశించగా, ఆయనకు ఆశాభంగమే జరిగింది. అయితే అధిష్ఠానం పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తెరిగి పీసీసీ ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టింది.

**- బస్వరాజు సారయ్య**

బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. 2010- 14 వరకు నాటి ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సేవలందించారు. తెలంగాణ వచ్చిన తర్వాత 2016లో బీఆర్ఎస్లో చేరారు. 2020లో ఆ పార్టీ నుంచి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి పొందారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్లో చేరారు. అయినప్పటికీ, అధిష్ఠానం ఆయనకు తాజాగా పీసీసీ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టింది. పార్టీలో బీసీ నేతగా ఆయనకు మంచి పేరున్నది.

**- హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**

హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కుటుంబం కొన్నేళ్ల నుంచి ప్రవాసంలోనే ఉంటున్నది. కానీ, కాంగ్రెస్ పార్టీతో ఆ కుటుంబానికి మంచి అనుబంధం ఉన్నది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఝాన్సీరెడ్డి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు. కానీ, పౌరసత్వం సమస్య వస్తుందని భావించి, ఆమె తన కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. యశస్వినీరెడ్డి ఎన్నికల్లో విజయ బావుటాను ఎగురవేశారు.

**- లకావత్ ధన్వంతి**

లకావత్ ధన్వంతి ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్గా సేవలందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన అధిష్ఠానం పీసీసీ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టింది. ఎస్టీ నాయకురాలిగా పార్టీలో ఆమెకు మంచి గుర్తింపు ఉంది.

**- నమిండ్ల శ్రీనివాస్**

నమిండ్ల శ్రీనివాస్ వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీ క్యాడర్లో బలముంది. పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. నమిండ్ల సేవలను గుర్తించిన అధిష్ఠానం ఆయనకు ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టింది.

**నలుగురు ప్రధాన కార్యదర్శులు వీరే..**

ప్రొఫెసర్ కత్తి వెంకట స్వామి, బొద్దిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఈవీ శ్రీనివాసరావు, దుద్దిళ్ల శ్రీనివాస్ (శీనుబాబు)కు అధిష్ఠానం ప్రధాన కార్యదర్శి పదవులు కట్టబెట్టింది. బీసీ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామిది నర్సంపేట నియోజకవర్గం. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవి చూశారు. అయినప్పటికీ అప్పటినుంచి పార్టీలోనే కొనసాగుతున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బొద్దిరెడ్డి ప్రభాకర్రెడ్డి విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ విభాగాల్లో కీలకంగా పనిచేశారు. పార్టీలో సీనియర్ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. గతంలో ఆయన ఏఐసీసీ, పీసీసీలో పలు బాధ్యతలు నిర్వహించారు. గతంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ పదవి ఆశించినప్పటికీ, ఆయనకా పదవి దక్కలేదు. తాజాగా ఆయనకు అధిష్ఠానం ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఈవీ శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి అనుచరుడనే పేరున్నది. పార్టీకి సేవలందిస్తున్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన ఆయనకు ఆ వర్గంపై మంచిపట్టున్నది. అలాగే ఓసీ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనివాస్ (శీనుబాబు)కు పార్టీలో మంచి పేరున్నది. ఇతని స్వగ్రామం మంథని నియోజకవర్గానికి చెందిన భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ధన్వాడ. మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో శీనుబాబు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

**- త్వరలోనే భర్తీ**

కాంగ్రెస్ అధిష్టానం త్వరలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. ఈ రేసులో మానుకోట ఎంపీ బలరాం నాయక్, ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఉన్నారు. ఇద్దరూ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారే. ఇద్దరూ మానుకోట జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారే.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ పద్నాల్గవ తారీఖున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గ సి.హెచ్. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల , జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ డి.ఎస్.పి సంపత్ రావు సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలి

- **విద్యార్థుల బస్సు పాసుల రేట్లు తగ్గించాలి**
- **బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్**



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజులు నిరంజన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు చేయడం లేదని ఒక ఆర్టీసీలో మాత్రమే మహిళలకు ఫ్రీ ఇచ్చి వారికి ఇచ్చిన ఫ్రీ చార్జీలను పురుషుల నుండి వసూలు చేయాలనే ఉద్దేశంతో ఒకేసారి అత్యధికంగా బస్సు చార్జీలు పెంచడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థుల బస్సు పాసులపై 20 శాతం పెంచడం బాధాకరమైన విషయమని, ఇప్పటికైనా పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించకుంటే పరకాల బిజెపి పక్షాన భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**రూ.37 లక్షల నగదు, 37 తులాల బంగారం స్వాధీనం**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాలపల్లి, గణపురం మండలాల లోని సింగరేణి క్వాటర్స్ లో ఇటీవల జరిగిన వరుస దొంగతనల కేసులను పోలీసులు ఛేదించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ సంపత్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ.. గణపురం మండలం మైలారం గ్రామంలో ఎస్సై అశోక్ వాహన తనిఖీలు నిర్వహించగా వాహనం లో అనుమానాస్పదంగా కనిపించిన వారిని విచారించగా దొంగతనం సంబంధించిన విషయాలను వెల్లడించారని భూపాలపల్లి డీఎస్పీ తెలిపారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని క్వాటర్స్ లో వరుస దొంగతనాలకు పాల్పడ్డ అంతర్ జిల్లా దొంగలను 7 గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల దొంగల ముఠా నుంచి 37 లక్షల 95 వేల 260 రూపాయల విలువ గల 37 తులాల బంగారం, ఆభరణాలు,2 kg ల వెండి,3 బైక్స్,ఒక కారు, 2 ఎల్ ఇడి టీవీలు, ల్యాప్ టాప్,హోమ్ థియేటర్,గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ సంపత్ రావు మీడియా సమావేశంలో వివరాలు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని అభినందించారు డిఎస్పి త్వరలో రివార్డులు అందిస్తామన్నారు.





# అసంతృప్తి

- కాంగ్రెస్ లోని ముఖ్య నేతలను నిరాశపరిచిన తాజా పరిణామాలు
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గ విస్తరణలో దక్కని చోటు
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే
- తీరా నాయినికి ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం
- అంత పెద్ద పదవి చేసేటంత సమయం లేదన్న రాజేందర్ రెడ్డి
- ఇంకెవరికైనా పని చేసేటోళ్లకు ఇస్తే సంతోషమని వ్యాఖ్య
- పీసీసీ అధ్యక్షుడిని కలుస్తానని మీడియాకు వెల్లడి



అక్షరదర్బార్, వరంగల్ : కాంగ్రెస్ పార్టీలోని తాజా పరిణామాలు ఆ పార్టీ ముఖ్య నేతలను తీవ్ర అసంతృప్తికి గురిచేశాయి. మంత్రి పదవిని ఆశించిన పార్టీలోని సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరోసారి నిరాశ చెందారు. ఇదిలా ఉంటే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశించిన మరో సీనియర్ నేత, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఉపాధ్యక్ష పదవి లభించింది. దీంతో నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన పరోక్షంగా తన అసంతృప్తిని బయటపెట్టినట్లు కనపడింది. ఈనెల 8న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం తెలిసిందే. కేబినెట్ విస్తరణలో కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలకు అవకాశం లభించింది. వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ మంత్రివర్గంలో స్థానం పొందారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి మంత్రివర్గంలో చోటు ఆశించారు. రెండోసారి అసెంబ్లీకి ఎన్నికైన ఆయన తనకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసి కోరారు. తనకు ఈసారి మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని ఆశించారు. తీరా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎస్సీ మాదిగ, మాల, బీసీ సామాజిక వర్గాల నుంచి ముగ్గురికి స్థానం కల్పించడం వరకే క్యాబినెట్ విస్తరణను పరిమితం చేసింది. రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎవరికి మంత్రివర్గం విస్తరణలో చాన్స్ ఇవ్వలేదు. ఇది మంత్రి పదవిని ఆశించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని తీవ్ర నిరాశపర్చినట్లు తెలిసింది. ఆయన అభిమానులను కూడా నిరాశపరిచింది.

**- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశిస్తే...**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ లో పని చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ కాలం నుంచి సేవలందిస్తున్నారు. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షునిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఆశించారు. ఒక దశలో నాయిని రాజేందర్ రెడ్డికి డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపాదన తెరపై రాగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించే ఆయన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కోసమే మొగ్గు చూపినట్లు తెలిసింది. తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించాలని రాజేందర్ రెడ్డి పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ రేస్ లో ఉన్న ఆయనకు పార్టీ అధిష్టానం సోమవారం రాత్రి ప్రకటించిన పీసీసీ కార్యవర్గ కూర్పు జాబితాలో ఉపాధ్యక్ష పదవి దక్కింది. దీంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించకుండా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన నొచ్చుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం హనుమకొండలో మీడియాతో మాట్లాడిన ఆయన తన అసంతృప్తిని పరోక్షంగా బయటపెట్టారు. అంత పెద్ద పదవి చేసేటంత సమయం, కేటాయించే అంత ఇది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇంకెవరికైనా పని చేసేటోళ్ళకి ఇస్తే సంతోషమని పీసీసీ అధ్యక్షుడికి రిక్వెస్ట్ చేసుకుంటానని అన్నారు. ఇది పరిశీలిస్తే ఆయన అసంతృప్తి వెల్లడవుతుంది.

**- నాయిని ఏమన్నారంటే...**

మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పీసీసీ ఉపాధ్యక్ష పదవిపై ఏమన్నారంటే ఆయన మాటల్లో... 'ఎమ్మెల్యేగా ఉన్న చాలా సంతోషం. చాలు. అంత పెద్ద పదవి చేసేటంత సమయం, కేటాయించే అంత ఇది లేదు . నేను పీసీసీ అధ్యక్షుడిని రెక్వెస్ట్ చేసుకుని నన్ను ఎమ్మెల్యేగా ఇక్కడ ఉండనీయండి. ఇంకెవరికైనా పనిచేసెటోళ్లకు ఇస్తే సంతోషం. నాకెందుకులే అని నేను అడుగుతున్న. ఇంకా డిసైడ్ చేయలే. అక్కడికి పోయిన తర్వాత అడుగుతం. ఇవాళే కద చూసినం పేపర్ల'. అని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**న్యాయం చేయాలని గ్రామస్తుల ధర్నా**

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిట్ట దేవేందర్ (48) కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో జరిపారు. గ్రామానికి చెందిన పిట్ట దేవేందర్ పరకాల రైస్ మిల్లులో పనులకు వెళ్లి శుక్రవారం రాత్రి ఇంటికి ద్విచక్ర వాహనంపై




వస్తుండగా వెనకాల నుంచి వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో దేవేందర్ తీవ్రంగా గాయపడగా, ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో రూపిరెడ్డిపల్లి గ్రామస్తులు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ సిబ్బందితో వచ్చి నిరసనకారులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

# ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ

- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ
- పాత మంత్రుల శాఖల మార్పులపైనా మంతనాలు
- కులగణన, ఎస్సీ వర్గీకరణ సభలకు రాహుల్, ఖర్గేకు ఆహ్వానం
- బీజేపీ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సీఎంకు పార్టీ పెద్దల ఆదేశం
- అధిష్టానం పిలుపుతో ఢిల్లీకి ఉత్తమ్

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సుమారు రెండు గంటల పాటు భేటీ అయ్యారు. క్యాబినెట్ విస్తరణ జరిగిన నేపథ్యంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, పాత మంత్రులకు శాఖల మార్పు అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. అలాగే ఎస్సీ వర్గీకరణ, కులగణనపై తెలంగాణలో రెండు వేర్వేరు బహిరంగ సభలు నిర్వహించాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలుస్తున్నది. సభలకు రాహుల్ గాంధీ, ఖర్గే వస్తే బాగుంటుందని, సభల తేదీలను ఖరారు చేస్తే, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తామని సీఎం కోరినట్లు సమాచారం. అలాగే పార్టీ పెద్దలు 11 ఏళ్ల బీజేపీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎంకు సూచించినట్లు తెలుస్తున్నది. పార్టీ అధిష్టానం పిలుపుతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా హుటాహుటిన మంగళవారం బయలుదేరి ఢిల్లీ వెళ్లినట్లు తెలిసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఇది ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ట్రైనీ ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు


**ఇద్దరు కానిస్టేబుళ్లపై కూడా నమోదు**

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ ట్రైని ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ పై మంగళవారం సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ విలేకరులతో మాట్లాడారు. ఆయన కథనం ప్రకారం... గత నెల రోజుల క్రితం దళితుడైన బత్తుల మహేందర్ పై ట్రైని ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో దాడి చేశారు. పోలీసులు దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో దళిత నాయకులు గత నెల రోజుల నుంచి దాడి చేసిన ట్రైని ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్స్ పై చట్టపరంగా శిక్షించాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో విచారించిన కరీంనగర్ సీపీ సైదాపూర్ ట్రైని ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు ఆదేశించారు. ఫలితంగా చట్టం సామాన్య ప్రజలకు, పోలీసులకు ఒకే విధంగా ఉంటుందనే నమ్మకం కలిగిందని తిప్పారపు సంపత్ తెలిపారు. ఎస్సైపై కేసు నమోదుతో ప్రజలకు పోలీసులపై గౌరవం మరింత పెరిగిందని అన్నారు.

# కేసీఆర్ ఏం చెప్తారు ?

- బుధవారం ఘోష్ కమిషన్ ఎదుటకు మాజీ సీఎం
- ఉద్రిక్తతల దృష్ట్యా ఇన్‌కెమెరా విచారణకు అవకాశం
- ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ
- కమిషన్ సంధించే ప్రశ్నలు, ఇవ్వాల్సిన సమాధానాలపై మంతనాలు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలు, బరాజ్‌ల కుంగుబాటు వెనుక కారణాలు తెలుసుకునేందుకే ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బుధవారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనున్నది. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు (బీఆర్కే) భవనంలో జరుగనున్న ఈ బహిరంగ విచారణకు కేసీఆర్ హాజరవుతున్నట్లు తెలుస్తున్నది. కేసీఆర్ విచారణకు హాజరయ్యే సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా బీఆర్ కే భవన్ వద్ద మోహరించే అవకాశం ఉందని, విచారణను అడ్డుకునే ప్రయత్నాలు చేయవచ్చని కమిషన్ అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు ఇన్‌కెమెరాలో విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధిస్తుంది?, ఆయన ఏ రీతిలో సమాధానాలు చెప్తారు? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. కేసీఆర్ అంతా తేలిగ్గా కమిషన్‌కు ప్రశ్నలు ఇవ్వరని, విచారణను మరింత సంక్లిష్టపరిచే విధంగా ఆయన సమాధానాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు విచారణ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మంగళవారం ఎర్రవల్లి ఫాం హౌస్‌లో మరోసారి కేసీఆర్‌ను కలిసినట్లు సమాచారం. విచారణలో ఏం ప్రశ్నలు అడుగుతారు? సమాధానాలు ఏ విధంగా చెప్తే బాగుంటుందనే అంశాలపై వారిద్దరూ చర్చించుకున్నట్లు తెలుస్తున్నది. కమిషన్ ఎదుట ఇప్పటికే నాటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. వారు బయటకు వచ్చి విచారణలో అంతా నిజమే చెప్పామని, తాము ఏదీ దాచిపెట్టలేదని చెప్పుకొచ్చారు. ఇక కేసీఆర్ విచారణ తర్వాత మీడియాతో ఏం మాట్లాడతారనేది సర్వత్రా చర్చనీయాంశమైంది.





# ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా
- సమావేశంలో పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని, రేవూరి, జిల్లా కలెక్టర్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డులను పరిశీలించారు. ప్రసవానంతర వార్డులోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని , అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతులు కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు.

సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, వసతులు, బడ్జెట్, వైద్యులు సిబ్బంది, తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రికి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పదిరోజుల్లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రిని, ఆ తదుపరి సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్లీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమం

**పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి**

అక్షర దర్బార్, నెక్కొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సాకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని పిట్ట కాల బోడుతండ, సీతారాంపురం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్న కేశవులు మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సూర్య భానోత్ వీరన్న భీమన్న కొండల్ రెడ్డి జక్కుల రాజు పోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభను

# జయప్రదం చేయండి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాడగోని రాజు**



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలు ఈనెల 13 తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరుగనున్నాయని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తడగోని రాజు పిలుపునిచ్చారు. మంగళవారం అమరాదామంలో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గూడెల్లి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. అదికారంలోకి వచ్చే ముందు జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడా ఊసే ఎత్తడం లేదంటు విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం జిల్లా మహాసభలకు ప్రతి జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని రాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజెఫ్ జిల్లా నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, ఏకు రవికుమార్, సిలువేరు రాజు, దేవు నాగరాజు,నాగెల్లి సంతోష్, చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల షాపుల్లో మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డీలర్లు ఎరువులు,విత్తనాలు మరియు పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పత్తి,మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగింది. 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ.901గా ప్రభుత్వం నిర్ణయించిందని, లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు 70 నుంచి 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తుకోవాలని కోరడం జరిగింది. ఈ తనిఖీలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణ , ప్రదీప్ పాల్గొన్నారు.

# జల్సాల కోసం ఇంట్లో చోరీ

**- ఇంటి దొంగను అరెస్టు చేసిన పోలీసులు**



అక్షరదర్బార్, వరంగల్: ఇరవై నాలుగు గంటల్లో వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు దొంగతనం కేసును ఛేదించారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడేమో కానీ పోలీసులు పట్టుకుంటారని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అన్నారు. ఖిలావరంగల్ పడమర కోటలోని ఒక ఇంట్లో సోమవారం చోరీ జరిగింది. అయితే సదరు ఇంటి యజమాని కొడుకు గుర్రపు జయంత్ ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కన్న కొడుకే సొంత ఇంట్లో దొంగతనానికి పాల్పడడం గ్రామస్తులను, కుటుంబ సభ్యులను విస్మయానికి గురిచేసింది. గుర్రపు జయంత్ ను అరెస్టు చేసి మంగళవారం మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. ఇంటి దొంగ జయంత్ నుంచి 11.16 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ నందిరాంనాయక్ తెలిపారు. గర్ల్ ఫ్రెండ్ తో జల్సాల కోసమే దొంగతనానికి పాల్పడ్డానని విచారణలో నిందితుడు ఒప్పుకున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# 7799848333

- **నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వండి**
- **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో ఉంచుకొని రైతన్న నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యల కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం రూ.1కోటి 23 లక్షల విలువ చేసే నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకుని 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# ఇన్ స్పెక్టర్ల బదిలీ..

- **సుబేదారికి రంజిత్, హనుమకొండకు శివకుమార్, ఏనుమాములకు సురేష్**
- **బాధ్యతలు స్వీకరించిన మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా ఎం రంజిత్ కుమార్, హనుమకొండ ఇన్ స్పెక్టర్ గా ఎం శివకుమార్, ఏనుమాముల ఇన్ స్పెక్టర్ గా జె సురేష్ నియమితులయ్యారు. సుబేదారి ఇన్ స్పెక్టర్ గా పని చేసిన పి సత్యనారాయణరెడ్డి టాస్క్ ఫోర్స్, హనుమకొండ ఇన్ స్పెక్టర్ గా పని చేసిన వై సతీష్ వరంగల్ సీఎస్బీ, ఏనుమాముల ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన ఏ రాఘవేందర్ వరంగల్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బొల్లం రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ను కలిసి మొక్క అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ కీర్తి ప్రతిష్ఠ పెంచేలా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఇన్ స్పెక్టర్ రమేష్ కు సీపీ సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదింటి కల సాకారం

**- ఎమ్మెల్యే జీఎస్ఆర్**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు సొంతింటి కల సాకారం అయిందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో వివిధ అభివృద్ధి పనుల తోపాటు ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపనలు భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు. కట్టంగూరి రామ నర్సింహారెడ్డి ఆకుతోట కుమారస్వామి తక్కెళ్లపల్లి రాజు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ రఫీ కాంగ్రెస్ నాయకులు మంద స్వామి గజ్జి రాజకుమార్ యారా రవికుమార్ కొమ్మిరాజు శ్రీనివాస్ గూడూరు రఘుపతి రెడ్డి చిలుకూరి దేవేందర్ రెడ్డి నరహరి భక్తి రెడ్డి ఏకాంబర రామారావు ఎమ్మార్వో హౌసింగ్ ఏఈ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పాకాలను ఎకో టూరిజంగా అభివృద్ధి చేస్తాం..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

అక్షర దర్బార్, నర్సంపేట : పాకాలను ఎకో టూరిజంగా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులనుఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాకాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్సిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ,సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరువు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకుసంబంధించిన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలోనే సొంతింటి కల



అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల పట్టణం 14 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మార్త ఉమా రఘుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పరకాల పట్టణ మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అలీ,వార్డు ఆఫీసర్ ఉమాదేవి, కొక్కిరాల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మొగుళ్లపల్లి ఎంపీడీవోకు గాయాలు

**చికిత్స కోసం కరీంనగర్ కు తరలింపు**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ల పల్లి ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ మంగళవారం అంతర్గాం మండలం కుందన పల్లి గ్రామ పరిధిలో ప్రమాదం సంభవించి తీవ్ర గాయాల పాలయ్యారు. మొగుళ్లపల్లి లో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్రబోస్ తన సొంత గ్రామమైన నిజామాబాదుకు వెళ్లి ఇంటికి కారులో తిరిగి వస్తున్న క్రమంలో రామగుండం కమిషన్ రేట్ అంతర్గం మండలం కుందనపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915